TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 02 సంచిక : 250 ఆదివారం 08 – 12 – 2024 ఎడిటర్ : సీతార్ల సురేష్ పేజీలు : 8 వెల : 6 /-

## వినయ్ విజ్ఞతతో మాట్లాడు...

**ప్రజలు ఎన్నుకున్న ఎంఎల్ఏ రాకేష్ రెడ్డి**

**జనం వెలుగు, ఆర్మూర్:–** గత అసెంబ్లీ ఎన్నికలలో రాజ్యాంగ బద్ధంగా ఆర్మూర్ ప్రజలు ఓట్లు వేసి ఎంఎల్ఏ గా పైడి రాకేష్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగిందని, ఎవరితోనైన విజ్ఞతతోనే మాట్లాడాలని వినయ్ రెడ్డికి ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గపు బిజెపి పార్టీ కన్వీనర్ పాలెపు రాజు, జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్ లు హితవు పలికారు. ఆర్మూర్ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలు తిరస్కరించిన తాను కాంగ్రెసు పార్టీ ఎంఎల్ఏ నని చెప్పుకోవడం, ప్రజల ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధుని రాకేష్ రెడ్డినే అవమాన పరిచినట్లు గాదని, ఎన్నుకున్న ఆర్మూర్ ప్రజలను అగౌరవ పరిచినట్లేనని వారు తెలిపారు. కాంగ్రెసు పార్టీకో ఎమ్మెల్యే, ఇంకో పార్టీకో ఎమ్మెల్యేలు అంటూ ఉండరని ప్రతి విషయాన్ని



ప్రజలు గమనిస్తున్నారని తెలుసుకొని మసలుకోవాలని వారు హితవు పలికారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేసి గెలిస్తే చైర్మన్ కావచ్చు లేదా ఎంపిటిసిగా గెలిస్తే మండల అధ్యక్షుడు కావచ్చు, జడ్పిటిసిగా గెలిస్తే జిల్లా చైర్మన్ కావచ్చు అలా గెలుపొందిన వారినే ప్రజా ప్రతినిధులు అంటారని వారు తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**రెండవ రోజు కొనసాగిన శాంతియుత రిలే నిరసన దీక్ష**

**జనం వెలుగు, నిజామాబాద్, డిసెంబర్ 07:** సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజు తెలిపారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన శాంతియుత రిలే నిరసన దీక్ష రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ గత 15 సం॥రాలుగా విధులు నిర్వర్తిస్తున్నాము. విద్యాశాఖలో కీలకంగా ఉంటూ విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు.రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపికై ఉద్యోగ భద్రతకు అర్హత కలిగి ఉన్నాము. అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికి నేటి వరకు మేము ఉద్యోగ భద్రతకు నోచుకోవడం లేదు. (ఒడిశా, హర్యానా, ఢిల్లీ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో క్రమబద్ధీకరణ జరిగినది), కనీస వేతన స్కేలు అమలు చేయడం లేదు. ఉద్యోగ భద్రత, ఆరోగ్య / ప్రమాద భీమా సౌకర్యాలు కూడా లేవు. మేమంతా నిరుపేద, దిగువ మధ్యతరగతి, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారము అని తెలియజేశారు. ఆర్థిక, సామాజిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలి. ప్రతి ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 5 లక్షల సౌకర్యం కల్పించాలి.సమగ్ర శిక్షా లోని పి.టి.ఐ లకు 12 నెలల వేతనం ఇవ్వాలి. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలి.మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్రేషియా కల్పించాలి. 61 సం?రాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. భారత సర్వోన్నత న్యాయస్థానం సమాన పనికి సమాన



వేతనం చెల్లించాలని తీర్పు చెప్పింది. 2018 పి.ఆర్సీ కమిటీ తన నివేదికలో ప్రతి కాంట్రాక్ట్ ఉద్యోగికి కనీస వేతనం స్కేలు (కాంట్రాక్ట్ ఉద్యోగ హెూదాను బట్టి ప్రభుత్వ ఉద్యోగికి చెల్లించే మూల వేతనం) అమలు చేయాలని సూచించింది. కావున కనీస స్కేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆశ్రఫ్ అలీ, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, ప్రధాన కార్యదర్శి భూపేందర్, కోశాధికారి ప్రసాద్, మహిళ అధ్యక్షురాలు గంగామణి, పెద్ద సంఖ్యలో సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో బాద్గుణ పాఠశాల విజేతలు

***జనంవెలుగు, నందిపేట్:–*** జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో బాద్గుణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటుకుని విజేతలుగా నిలిచారు. “సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్” అనే థీమ్ కింద “సెన్సార్ అండ్ ఎలక్ట్రిక్ బెల్ ఫర్ బ్లైండ్ పీపుల్” అనే ప్రాజెక్టును సిద్ధం చేసి ప్రదర్శించారు. పదో తరగతి విద్యార్థులు D. కార్తీక్, A. గగన్ ఈ ప్రాజెక్టులో పాల్గొని ప్రథమ స్థానం సాధించారు. ఈ విజయం పాఠశాలకు గర్వకారణంగా మారింది. ఈ ప్రాజెక్టుకు మార్గదర్శకత్వం వహించిన ఫిజికల్ సైన్స్ టీచర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ ఆవిష్కరణ దృష్టి లోపం ఉన్నవారి జీవితాలను సులభతరం చేయడమే లక్ష్యంగా రూపొందించబడిందని పేర్కొన్నారు. విజేతలకు జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా మెమొంటో ప్రదానం చేయడం జరిగింది. ఈ ఘనత బాద్గుణ గ్రామానికి పాఠశాలకు గొప్ప గుర్తింపుని తెచ్చిపెట్టిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు M. భోజన్న తెలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని ఆయన



అభిప్రాయపడ్డారు. ఈ విజయం తదుపరి సైన్స్ ప్రదర్శనలకు స్ఫూర్తిగా నిలుస్తుందని, గ్రామస్తులు విద్యార్థులపై అభినందనలు కురిపించారు.

## బాల్కొండలో గంజాయి, గూండా, రౌడీయిజాలు లేకుండా చేశా

**కాంగ్రెసు పార్టీ ఇంచార్జి సునీల్ రెడ్డి**

**జనం వెలుగు, బాల్కొండ:–** రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి బాల్కొండ నియోజక వర్గంలో గంజాయి, గూండాయిజం, రౌడీయిజాలను రూపమాపడం జరిగిందని బాల్కొండ నియోజక వర్గపు కాంగ్రెసు పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి తెలిపాడు. నియోజకవర్గంలోని మోర్తాడ్ లో శనివారం తెలంగాణ నిర్వహించిన ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రకటించాడు. నియోజకవర్గానికి 3500 నుండి 4500 వంతున రా ష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన అన్నాడు. కేసిఆర్ హయాంలో కేవలం కేసిఆర్ కుటుంబీకులే బాగుపడ్డారని, కాంగ్రెసు ప్ర భుత్వం అంటేనే పేదల ప్రభుత్వం ఆయన అన్నాడు. మంత్రులకు, ఎంఎల్ఏలతో పాటు మీడియాకు పూర్తిగా స్వేచ్ఛను ఈ కాంగ్రెసు ప్రభుత్వం ఇస్తున్నదని ఆయన తెలిపాడు. పేద ప్రజానీకం ఆసుపత్రిల పాలైతే వారికి చికిత్స నిమిత్తం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సుమారు 10 లక్షల రూపాయల వరకు వైద్య



సదుపాయాన్ని కాంగ్రెసు ప్రభుత్వం కల్పిస్తోందని ఆయన చెప్పాడు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారమే బాల్కొండలో ప్రజాసమస్యల పరిష్కారం కోసమే తాను పని చేస్తున్నాని ఆయన తెలిపాడు.

### యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుకి సన్మానించిన అనిల్

**జనం వెలుగు, బాల్కొండ:–** బాల్కొండ మండల యువజన కాంగ్రెసు అధ్యక్షుడిగా ఎన్నికైన తౌటు అరవింద్ ను, రాష్ట్ర మైనింగ్ శాఖ చైర్మన్ ఈరవత్రి అనిల్ సన్మా నించాడు. బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో శనివారం చైర్మన్ ఈరవత్రి అనిల్ స్వగృహంలో అరవింద్



కు శాలువ కప్పి సన్మానించాడు. ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడు, కపిల్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

### సిద్దిపేటలో బీసీ రాజ్యాధికార సమితి రౌండ్ టేబుల్ సమావేశం

**హాజరుకానున్న వ్యవస్థాపక అధక్షులు దాసు సురేశ్**

**జనం వెలుగు, సిద్దిపేట:–** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహకంగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్త బీసీ ముఖ్యనాయకుల సమావేశాన్ని



ఆదివారం సిద్దిపేటలో నిర్వహిస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి మెదక్ జిల్లా కో ఆర్డినేటర్ ముదిగొండ శ్రీనివాస్ తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా క్షేత్రస్థాయి బీసీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం 2024.. డిసెంబర్ 8 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు సిద్ధిపేటలోని మార్కండేయ దేవాలయం పద్మశాలి భవనంలో జరగనుందని శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో బీసీ ఉద్యమం ఊపందుకున్నదని, పెద్ద సంఖ్యలో బీసీలను సర్పంచులుగా ఎంపీటీసీ లుగా జెడ్పీటీసీలుగా గెలిపించుకోవడానికి అవసరమైన నాయకత్వ శిక్షణను, పూర్తిస్థాయి జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడానికి బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపకులు దాసు సురేశ్ మరియు ప్రముఖ బీసీ నాయకులు. వక్తలు సిద్ధిపేటలో నిర్వహించే రౌండ్ టేబుల్ కార్యక్రమానికి విచేస్తున్నారని శ్రీనివాస్ మీడియా కు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్దిపేట, సంగారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని కుల సంఘాల పెద్దలు మేధావులు రిటైర్డ్ ఉద్యోగులు అన్ని పార్టీల రాజకీయ నాయకులు విచ్చేసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. శనివారం సిద్ధిపేటలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ ముదిగొండ శ్రీనివాస్, కొత్వాల్ నరేందర్ చేర్యాల మల్లికార్జున్, కో కన్వీనర్స్ మార్క శ్రీనివాస్ అంతగిరి కనకయ్య తూముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ ఉన్నత పాఠశాలలో “తిథి భోజనం”

**జనం వెలుగు, బాల్కొండ:–** మధ్యాహ్నా భోజన పథకంలో భాగంగా శనివారం బాల్కొండ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థి నివిద్యార్థులకు కేంద్ర ప్రవేశ పెట్టిన పిఎం పోషణ్ “తిథి భోజనం” ఏర్పాటు చేసినట్లు బాల్కొండ మండల విద్యాశాఖాధికారి బట్టు రాజే శ్వర్ తెలిపాడు. విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్య వంతమైన



పౌష్టికా హారంతో పాటు, విద్యార్థులకు మూడు రకాల కూరగాయలు స్వీటు, మిర్చి, బిర్యానీ అన్నంను అందించడం జరిగిందని ఆయన తెలిపాడు. పాఠశాల విద్యా డైరెక్టర్ ఆదేశానుసారం పాఠశాలల్లో తిథి భోజనం అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించామనీ ఆయన తెలిపాడు. ఈలాంటి కార్యక్రమాల వలన విద్యార్థిని, విద్యార్థుల్లో మానవత్వం సమానత్వం అన్న భావన విద్యార్థులలో అలబడుతుందని ఆయన అన్నాడు. అంతేకాకుండా ఈ ఆహార పదార్థాలతో సప్లమెంటరీ న్యూట్రిషన్ల ద్వారా విద్యార్థులలో రోగ, నిరోధక శక్తి పెరుగుతుందని ఆయన అన్నాడు. ఈ కార్యక్ర మంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యా యుడు ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జావీద్ పరామర్శించిన మాజి ఎమ్మెల్యే

**జనం వెలుగు, బాల్కొండ:–** బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు జావీద్ ను, బాల్కొండ మాజి ఎంఎల్ఏ, తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ పరామర్శించాడు. మైనారిటి నాయకుడు జావీద్ అమ్మ ఇటీవల మృతి చెందగా, ఈరవత్రి అనిల్ శనివారం పరామర్శించాడు. ఈ



కార్యక్రమంలో బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడు, వేల్పూరు మార్కెట్ కమిటి చైర్మన్ ముత్యం రెడ్డి, బాల్కొండ పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడు, వేల్పూరు మార్కెట్ కమిటి డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, బాల్కొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అరవింద్, కాంగ్రెసు నాయకులు ప్రవీణ్ గౌడు, బండి మల్లేష్, విద్యాసాగర్, గోపు మహేష్, వేంపల్లి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

**జనం వెలుగు, నిజామాబాద్, డిసెంబర్ 07:** సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి చేపట్టిన ర్యాలీని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జెండా ఊపి ప్రారంభించారు.